అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి – గోపాలపురం

విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేసిన ప్రతిఒక్కరికి మంచి పేరు, గుర్తింపు లభిస్తుందని సిడిపిఒ వైబిటి.సుందరి అన్నారు. బంధపురం అంగన్‌వాడీ సహాయ కార్యకర్తగా 30 ఏళ్లు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కొయ్యి లక్ష్మీకాంతంను ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సత్కార్యక్రమంలో సిడిపిఒ పాల్గొని మాట్లాడారు. పిల్లల పోషణ పట్ల ఆయా పాత్ర కీలకమన్నారు. 30 ఏళ్ల పాటు లక్ష్మీ కాంతం సేవలు మరువలేనివన్నారు. అనంతరం సిడిపిఒతో పాటు సూపర్‌వైజర్ పద్మావతి, శశికళ, ఎ.విజయకుమారి, బి.విజయశాంతి, విజయకుమారి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు.

లక్ష్మీకాంతంను సత్కరిస్తున్న సిడిపిఒ

గ్రాసిమ్ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దు

ప్రజాభిప్రాయ సేకరణలో పలు గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి – బిక్కవోలు

కాలుష్య కారకమైన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దని పలువురు ప్రజాభిప్రాయ సేకరణలో విజ్ఞప్తి చేశారు. మంగళవారం బలభద్రపురంలోని హైస్కూల్‌లో గ్రాసం ఇండస్ట్రీస్ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సభను నిర్వహించారు. గత పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు భారీగా మొహరించారు. ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు పలువురు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గతంలో ఇదే ఫ్యాక్టరీ కోసం అప్పటి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా స్థానిక ప్రజలు చెప్పులతో దాడి చేయడంతో సుమారు 500 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన సభకు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గ్రాసిమ్ సంస్థ సంవత్సరానికి 30 వేల టన్నుల బొగ్గును మండిస్తూ కాలుష్యానికి కారణం అవుతుందన్నారు. 70 శాతం మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని గ్రాసం ఇండస్ట్రీ యాజమాన్యం మాట ఇచ్చి తప్పిందన్నారు. స్థానికంగా కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. గ్రాసిమ్ ఇండస్ట్రీస్ విస్తరణకు అనుమతులు జారీ చేయొద్దని కలెక్టర్ మాధవీలతను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తెలిపిన అభ్యంతరాలను, సలహాలను రాష్ట్ర, కేంద్ర కాలుష్య నివారణ సంస్థకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు బారీ గా తరలి వచ్చారు.

ప్రజాభిప్రాయ సేకరణ సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

కార్మికులకు మద్దతు తెలుపుతున్న అరుణ్

పేపర్‌మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే

ఉద్యమం ఉధృతం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఎపి పేపరు మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ హెచ్చరించారు. ఎపి పేపర్ మిల్లు కార్మికులు చేస్తున్న మంగళవారం నాటికి 49వ రోజుకు చేరుకున్నారు. ఈ దీక్షలకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పేపర్ మిల్లు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం, సమస్యల పరిష్కారం కోసం 49 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తుంటే యాజమాన్యం పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే యాజమాన్యం తన మొండి వైఖరిని వదిలి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గుర్తింపు ఎన్నికలు వెంటనే జరపాలని, క్యాంటీన్ రేట్లను తక్షణమే తగ్గించాలని, కాంట్రాక్టు కార్మికులను సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను బాగుచేయించి తక్షణమే కార్మికులకు ఎలాట్‌మెంట్ చేయాలని, అలవెన్సు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి పేపర్ మిల్లు కార్మికుల పోరాటానికి సిఐటియు, జిల్లా కార్మిక సంఘాలు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాయని తెలిపారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ తదితరులు

మారనున్న రాజమహేంద్రవరం రూపురేఖలు

ప్రజాశక్తి – రాజమహేంద్రరం

రానున్న ఏడెనిమిది నెలల్లో రాజమహేంద్రవరం నగర రూపు రేఖలు పూర్తిగా మారనున్నాయని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. మంగళవారం ఆయన నగరంలోని మోరంపూడి హైవే నుంచి వాంబే గృహాల వరకూ 100 అడుగుల వెడల్పున నిర్మించిన రోడ్డును, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న డ్రెయినేజీ పనులను ఆయన పరిశీలించారు. ఎస్‌ఇ పాండురంగారావుకు డ్రెయినేజీ నిర్మాణ పనులపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సుమారు రూ.8.5 కోట్లతో ఈ రహదారి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ రోడ్డుతో మోరంపూడి జంక్షన్ వద్ద ట్రాఫిక్ భారం లేకుండా విజయవాడ నుంచి వచ్చే వాహనాలు ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందన్నారు. మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. అలాగే మరో 80 అడుగుల రోడ్డు లారీ స్టాండ్‌కు కలిసేలా నిర్మిస్తామని, ఇది మాస్టర్ ప్లాన్‌లో ఉందన్నారు. ఆ రోడ్డు నిర్మిస్తే ఆల్కాట్ గార్డెన్స్, వాల్ మార్ట్ మీదుగా హైవేకు చేరొచ్చన్నారు. ఆయన వెంట నగర పాలక అధికారులు, రుడా డిపార్ట్‌మెంట్ సిబ్బంది, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ విజ్ఞాపనలు

ప్రజాశక్తి-కోరుకొండ

మండలంలో పలు ప్రతిపాదిత అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయాలంటూ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మంగళవారం అమరావతిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, పలువురు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. కోరుకొండ రెడ్డి పంతులు సత్రానికి ధర్మకర్తల మండలి నియామకం కోసం ఎంఎల్ఎ రాజా చేసిన విజ్ఞప్తికి మంత్రి కొట్టు సానుకూలంగా స్పందించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్‌ను కలిసి గాదరాడ, కణుపూరు గ్రామాల భూములకు నరసాపురం వద్ద ప్రతిపాదిత ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాల కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్‌ను కలిసి గ్రామాలకు తాగునీటి కోసం గోదావరి జలాలు అందించే వాటర్ గ్రిడ్ పథకానికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విన్నవించారు.

మంత్రికి విన్నవిస్తున్న ఎంఎల్ఎ రాజా

2న గోకవరంలో క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 2న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ వనజాకుమారి తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో 30 ఏళ్ల దాటిని వారు విధిగా ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యాయ సేవాధికార సంస్థల చట్టంపై

అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

న్యాయ సేవాధికార సంస్థల చట్టం-1987పై న్యాయవాదులకు స్పష్టమైన అవగాహన తప్పనిసరిగా ఉండాలని 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ఆర్.రాజీవ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి తెలిపారు. రాజమహేంద్రవరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ప్యానెల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ సభ్యులతో మంగళవారం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యామూర్తి రాజీవ్ మాట్లాడారు. న్యాయ సేవలు అవసరమైన వారికి మెరుగైన, సత్వరమైన పరిష్కారం చూపించడం ప్యానెల్ లాయర్ల ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ విషయంలో సమస్యలు, సందేహాలు ఉంటే వెంటనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉచిత న్యాయ సహాయం పొందే అర్హత ఉన్నవారికి మెరుగైన న్యాయ సేవలు అందించాలన్నారు. రాజమహేంద్రవరంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ ఏర్పడిన నాటి నుంచి ఉన్న కేసులపై న్యాయమూర్తి ప్రత్యూషకుమారి ఆరా తీశారు. రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా పని చేయాలని సూచించారు. అప్పుడే ప్రజలలో న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకం బలపడుతుందన్నారు.

త్వరలో బకాయిల చెల్లింపు

పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు సత్యనారాయణ

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

మినీ గోకులాల బిల్లుల బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కల్లూరి సత్యనారాయణ తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఫిబ్రవరి 28న 'అందని మినీ గోకులాల బిల్లులు' కథనానికి ఆయన స్పందించారు. అధిక శాతం రైతులకు రావాల్సిన బకాయిలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకనకు సంబంధించిన వెబ్‌సైటులో పొందుపర్చామన్నారు. చాలా మంది రైతులకు మినీ గోకులాల డబ్బులు అందాయన్నారు. మిగిలిన వారికి ఎంపిడిఒ ద్వారా బిల్లులు తయారు చేసి ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే చెల్లిస్తామని స్పష్టం చేశారు. అలాగే పశు నష్టపరిహారాలను ఇప్పటికే కొంత మందికి చెల్లించామని మిగిలిన క్లెయిమ్‌లకు సంబంధించి నిధులు విడుదల కాగానే రైతులకు అందిస్తామన్నారు.

గృహ సారథులు, కన్వీనర్లకు చందన దిశా నిర్దేశం

ప్రజాశక్తి – కడియం

జేగురుపాడులో వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అధ్యక్షతన గహ సారథులు, సచివాలయం కన్వీనర్ల ఆత్మీయ సమావేశంలో వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొని దిశానిర్ధేశం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి విజయం చేకూరేలా కృషి చేయాల్సిన బాధ్యత గృహసారథుల, సచివాలయ కన్వీనర్లపైనే ఉందన్నారు. దేశంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని జనసేన, టిడిపిలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, రూరల్ మహిళా అధ్యక్షులు శైలజ, దేవస్థానం చైర్మన్ పేపకాయల సత్యనారాయణ, నిచ్చెనకోళ్ల గోవిందు, బళ్ల అన్నవరం, సాకా కిరణ్, మారిశెట్టి నాగన్న, పిశ్రీను పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎంపిపి సుంకర దంపతులు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు మానవత్వాన్ని చాటారు. గాంధీజీ విగ్రహం వద్ద ఈరోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎలక్ట్రీషియన్ జానకి చిన్ని ఆకస్మికంగా మతి చెందాడు. కనీసం దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక కుటుంబ సభ్యులు దీని స్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని సహచర ఎలక్ట్రీషియన్‌లు ఎంపిపి సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని దహనసంస్కారాలకు సాయం అందించారు. అంతేకాకుండా అన్ని ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మానవత్వంతో స్పందించిన ఎంపిపి దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్రి సూరారెడ్డి, పులపర్తి బుజ్జి, పంచాయతీ సిబ్బంది, ఎలక్ట్రీషియన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి – యంత్రాంగం

జిల్లాలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలు నిర్వహించారు. **రాజమహేంద్రవరం** ఆర్యాపురంలోని శ్రీచైతన్య స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు తయారు చేసిన 300 లైవ్ డెమో వర్కింగ్ మోడల్ ప్రాజెక్టలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ ఎ.సురేంద్ర మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం, ఎజిఎం వైఎన్ శ్రీనివాస్, డైరెక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రముఖ శిశువైద్యులు డాక్టర్ తనూజాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఎక్స్ పోలు నిర్వహించాలని సూచించారు. శ్రీచైతన్య ఎజిఎం వైఎన్.శ్రీనివాస్ పాల్గొన్ని విద్యార్థులను అభినందించారు. జోనల్ కో-ఆర్డినేటర్ జెకె.శ్రీనివాస్, హైస్కూల్ ప్రైమరీ కో-ఆర్డినేటర్ శిరీష, ప్రీ ప్రైమరీ కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి, సిబ్యాచ్ కో-ఆర్డినేటర్ విశ్వేశ్వరావు తదితరులు ప్రాజెక్టులను వీక్షించారు. శ్రీచైతన్య ఆర్యాపురం డీన్ రమేష్, సీబ్యాచ్ ఇన్‌ఛార్జి ప్రవీణ్, ప్రైమరీ ఇన్‌ఛార్జి నవ్య, ఎఒ వీరభద్రం, సిబ్బంది పాల్గొన్నారు. **సీతానగరం** పువ్వాడ సత్యమాంభ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల రంగోలి, సైన్స్, క్విజ్ పోటీలు నిర్వహించారు. సైన్స్ ప్రాజెక్ట్ తో ఎగ్జిబిషన్ నిర్వహించారు. హెచ్‌ఎం పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ సమన్వయకర్త కన్నూరి సతీష్ బాబు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రాజానగరం** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విసి ప్రసాదరాజు, డా వైఎస్‌ఆర్ హార్టీ కల్చర్ యూనివర్సిటీ విసి టి.జానకిరామ్ హాజరయ్యారు. సివి.రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విసి ప్రసాదరాజు మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రానికి సివి.రామన్ చేసిన కృషిని వివరించారు. హార్టికల్చర్ యూనివర్సిటీ విసి జానకిరామ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు విశ్వజనీన ఆలోచనలతో పని చేస్తాయని ఈ ఏడాది విశ్వ శ్రేయస్సు కోసం సైన్స్ అనే పేరుతో సైన్స్ డే నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.అశోక్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమణేశ్వరి, కన్వీనర్ డాక్టర్ కె.దీప్తి తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో వ్యవస్థాపక కరస్పాండెంట్ వివి.అనీష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సైన్స్ సిబ్బంది రత్నకుమారి, కావ్యలను కరస్పాండెంట్ అభినందించారు. **చాగల్లు** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ రాజరాజేశ్వరి విద్యాలయ, నందిగంపాడు సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్స్‌లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కడియం** జడ్‌పిహెచ్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. హెచ్‌ఎం టి.సత్యనారాయణ రామన్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. బుర్రిలంకలో జరిగిన బాలోత్సవ కార్యక్రమాల్లో, రాజమండ్రిలో జరిగిన బాలోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో మాస్టారు గొల్లపల్లి సత్యనారాయణ మాస్టారు కృషిని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు అభినందించారు. అనంతరం గొల్లపల్లిని సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా నర్సరీ మేన్ అసోసియేషన్ పూర్వపు అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **గోపాలపురం** జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, బాపూజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్, గుడ్డిగూడెం మెహరా శ్రీ ఇంగ్లీష్ మీడియం, కొవ్వూరుపాడు విజడమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో సైన్స్ డే నిర్వహించారు. హెచ్‌ఎం సోమశేఖర్, బాపూజీ కాన్వెంట్ కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. సివి.రామన్ సేవలను వివరించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు, మెహర్ జ్యోతి, గూడపాటి ఏడుకొండలు ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలం యర్నగూడెం జడ్‌పిహెచ్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. రామన్ చిత్రపటానికి హెచ్‌ఎం వాసవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. సైన్స్ ఉపాధ్యాయిని జి.స్వర్ణకుమారి, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ గుడివాడ సురేంద్రకుమార్‌నాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

గోపాలపురం పాఠశాలలో...

తాళ్లపూడిలో మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థుల సైన్సు ప్రాజెక్టుల ప్రదర్శన

210 పశువులకు వైద్య సేవలు

చాగల్లు : మండలంలో మార్కొండపాడు పశువైద్యశాల వద్ద నిడదవోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుంకవల్లి భాస్కరరావు కుమారుడు రమేష్ ఆర్థిక సహకారంతో మంగళవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో 210 పశువులకు వైద్యసేవలుఅందించారు. ఈ శిబిరాన్ని నిడదవోలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గూడపాటి సుబ్బారావు, డాక్టర్ ఎ.వెంకటరెడ్డి ప్రారంభించారు.

165 మందికి కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి – పెరవలి

మండలంలోని ముక్కామలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 165 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కమ్మ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ శిబిరంలో నిడదవోలు రాజేశ్వరి లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది వైద్యసేవలు అందించారు. 21కి మంది ఆపరేషన్ అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి కళ్ల జోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అరిగెల అరుణకుమారి, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు, సభ్యులు బోళ్ల మంగరావు శ్రీరామ్ సురేష్, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు

సమన్వయంతోనే మండలం అభివృద్ధి

ప్రజాశక్తి-గోకవరం

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేయాలని ఎంపిపి సుంకర శ్రీవల్లి అన్నారు గోకవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిడిఒ కెవిఎస్ఎస్.మూర్తి ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుమ్మలదొడ్డి ఎంపిటిసి సత్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని, వాటి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి పథకాలు పూర్తి కాలేదని దీని వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో పశువులకు చేయూత పథక అమలు చేస్తున్న విధానాన్ని ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరారు. కరెంటు కోతలను నివారించాలని కోరారు. అనంరం వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు మాట్లాడుతూ మండలంలో ప్రతినెల 2న ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ బాధితులకు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కంటి పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. గోకవరం ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారి రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నామన్నారు. తోటబడి ద్వారా ఉద్యానవన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశువైద్యులు డాక్టర్ అనిత మాట్లాడుతూ మండలంలోని పశువులకు గాలికుంట వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. హౌసింగ్ ఎఇ ఎవి.వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో జగనన్న గహ నిర్మాణం పథకంలో భాగంగా 915 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, గోకాడ చిట్టిబాబు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా టైలర్స్ డే

ప్రజాశక్తి – యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల టైలర్స్ డేను మంగళశారం ఘనంగా నిర్వహించారు. విలయమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **రాజమహేంద్రవరం** ఇన్నీస్‌పేటలోని లక్ష్మీ గణపతి దర్జీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలియం హో జయంతి సందర్భంగా టైలర్స్ డేను నిర్వహించారు సంఘం అధ్యక్షులు తాడిచర్ల ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు భట్లంక నాగప్రకాష్, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు స్వయం ఉపాధిగా దర్జీ వత్తిని ఎంచుకొని జీవిస్తున్నారన్నారు. వీరిలో 75 శాతం వరకూ ఆర్థికంగా వెనుకబడినవారేనన్నారు. వీరందర్నీ ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. దర్జీలకు కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉచితంగా పక్కా గృహాలను ఏర్పాటు చేయాలని, దర్జీలకు కమ్యూనిటీ హాలు నిర్మించాలని, 50 ఏళ్ల దాటిని వారికి పింఛను సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాద బీమా, ఇఎస్ఐ సౌకర్యాలు అందించాలన్నారు. వీటి సాధనకు టైలర్లు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి గుదే కోటేశ్వరరావు, కోశాధికారి మహేష్, సంఘం సభ్యులు సిహెచ్.నాగమణి, ఎం.అరుణ, ఆర్.రవణమ్మ, టి.త్రినాథరావు, సిహెచ్.నాయుడు, బి.శ్రీనివాసరావు, టి.బాబ్జి, ఉదయ్ రాజు తదితరులు పాల్గొన్నారు. **పెరవలి** మండలం కానూరులో విజేత టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు కొమ్ము శ్యామలరావు మాట్లాడారు. దర్జీల జీవితాలు నేడు దుర్భరంగా మారాయన్నారు. టైలర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టైలర్లు పాల్గొన్నారు **చాగల్లు** మెయిన్ సెంటర్లో శ్రీరాములు టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారావు మాట్లాడారు. రెడీమేడ్ దుస్తులతో టైలర్ల ఉపాధికి గండి పడిందన్నారు. తమను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆంజనేయులు డి శ్రీనివాస్ సత్తిబాబు టైలర్లు పాల్గొన్నారు. **తాళ్లపూడి**లో మదన గోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో మండల టైలర్స్ సమావేశం నిర్వహించి విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తూర్పుగోదావరి జిల్లా టైలర్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వంబోలు పోసి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేద టైలర్ రాముకు రూ.5,500 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జి.రామాంజనేయులు, ఎన్.సుబ్బారావు, కె.గంగాధర్, వీరాస్వామి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

లక్ష్య సాధనకు కష్టపడాలి

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

లక్ష్య సాధనలకు కష్టపడాలని మానవతా కెరియర్ గైడెన్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధాపుష్పవతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం సత్యవాడ ఇందుకూరు సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నైతిక విలువలు, పరీక్షలపై అవగాహన కల్పించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కష్టపడితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలమన్నారు. మానవత మండల అధ్యక్షులు ఎన్‌వి.పాపారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువే బాధ్యతగా ఉండాలన్నారు. హెచ్‌ఎం జిబివి.ప్రసాద్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమన్నారు. ఈ సమావేశంలో 9వ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు పిఎస్‌వి.సత్య నారాయణ, మానవత సీనియర్ సభ్యులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ హత్యకేసులో యావజ్జీవ ఖైదు

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

ప్రేమ, పెళ్లి నిరాకరించిందని మహిళను హత్య చేసిన కేసులో యావజ్జీవ కారాగార శిక్ష విధించిన కాకి నాడ మూడో అదనపు జిల్లాకోర్టు.. ప్రేమ, పెళ్లి నిరాక రించిందని ఓ మహిళను హత్య చేసిన కేసులో వాదోప వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ కాకినాడ మూడో అదనపు జిల్లా జడ్జి, సెషన్స్ జడ్జి పి. కమలాదేవి తీర్పు చెప్పారు. కేసు పూర్వపరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది అక్టోబర్ 8వ తేదీన పెదపూడి మండలం కూరాడ గ్రామానికి చెందిన గుబ్బల వెంకట సూర్య నారాయణ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన కాదా దేవిని ప్రేమించానని పెళ్లి చేసుకోవాలని వేధించాడు. ఆమె నిరాకరించింది.. దీంతో కక్ష పెంచుకున్న సూర్య నారాయణ పెదపూడి మండలం కాండ్రేగుల వద్ద దారికాచి కిరాతకంగా నరికి చంపాడు. ఈ కేసును ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని త్వరితగతిన రోజుల్లోనే చార్జి దాఖలు చేశారు. కేవలం నాలుగు మాసాల్లోనే కోర్టులో విచారణ పూర్తిచేసి న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితుడికి జీవిత ఖైదీతోపాటు రూ.5000 జరిమానా విధించారు. కేసును కాకినాడ రూరల్ సిఐ కె.శ్రీనివాస్, ఎస్.ఐ. పి.వాసు దర్యాప్తు చేయగా ప్రాసి క్యూషన్ తరఫున కేసు కొల్లు ఆదిత్యకుమార్ వాదించారు.

మోటార్ సైకిల్ దగ్ధం బూడిదైన రూ. 50 వేల నగదు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బళ్ల మార్కెట్ సెంటర్ భీమవరంపేటలో సోమవారం అర్ధరాత్రి సమయంలో అనుమానాస్పద స్థితిలో ద్విచక్రవాహనం దగ్ధమయింది. డిక్కీలో ఉంచిన రూ. 50 వేలు నగదు కాలి బూడిదయింది. బాధితుడు దూలపల్లి రాజు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం సాయంత్రం ప్రైవేట్ ఉద్యోగ విధులలో భాగంగా ఊరు వెళ్లి వచ్చిన రాజు తన ఇంటి వద్ద ఎప్పటి మాదిరిగానే వాహనాన్ని పార్క్ చేసి రాత్రి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో రాత్రి 12 గంటలకు పక్కింటి వ్యక్తి వచ్చి ద్విచక్రవాహనం కాలిపోతున్నట్లు తెలిపారు. దానితో బయటకు వచ్చి చూడగా అప్పటికే వాహనం పూర్తిగా దగ్ధమైందన్నారు. డిక్కీలో తన ఓనర్ కు చెందిన రూ. 50వేల నెల బ్యాగ్ లో ఉంచి తాళం వేసినట్లు ఆయన చెప్పారు. ఆనగదు మొత్తం పూర్తిగా దగ్ధమైందని ఆయన ఆవేదన చెందారు. ప్రమాదంలో పక్కనే ఉన్న మరో మోటార్ సైకిల్ కూడా పాక్షికంగా దగ్ధమైనట్లు వారు చెప్పారు. ఈ ప్రమాదానికి సంబంధించి తనకు ఎవరి మీద ఎలాంటి అనుమానాలు లేవన్నారు. దీనిపై సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోటరూరల్

సామర్లకోట-కాకినాడ కెనాల్ రోడ్డులో ముత్యాలమ్మ ఆలయం సమీపంలోని ఉండూరు బ్రిడ్జి జంక్షన్ వద్ద అశోక లేలాండ్ వ్యాన్ మోటార్ సైకిల్ ఢీకొట్టిన సంఘటనలో మంగళవారం రాత్రి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడని వ్యక్తిని 108లో చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

తాళం వేసిన ఇంట్లో చొరవబడి సుమారు రూ 2.62 లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరించిన కేసులో ఇద్దరు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు మంగళవారం అంగర ఎస్ ఐ చంటి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇవి.. గత ఏడాది అక్టోబర్ 28న కాలేరు కు చెందిన గొడితి సూర్యనారాయణ ఇంట్లో చొరబడి ఆభరణాలు అపహరించిన సంఘటనపై అప్పటి ఎస్ఐ బి. సంపత్ కుమార్ కేసు నమోదు చేశారు. మండపేట సిఐ పి. శివ గణేష్ దర్యాప్తు చేసి నేరానికి పాల్పడిన నిందితులు పి విజయ్, జి సురేంద్ర లను అరెస్టు చేసి ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం మేజిస్ట్రేట్ కె.దీప దేవ కప నిందితులకు ఒక్కొక్కరికి ఆరు నెలలు జైలు శిక్ష , రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

రానున్నది టిడిపి పాలనే : ఆదిరెడ్డి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రానున్నది టిడిపి పాలనేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక 11వ డివిజన్‌లో టిడిపి నాయకులు కంటిపూడి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆదిరెడ్డి మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అన్ని రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. వైసిపిపై రోజురోజుకూ ప్రజావ్యతిరేకత పెరుగుతోందన్నారు. 2024లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికిన రామారావు, గోవింద రాజులు, తోట కిరణ్, అడబాల రాజా, రేగేటి సూరిబాబు, కోర్పు అచ్యుతరామారావు పాల్గొన్నారు.

పొలంబడిలో కార్యక్రమంలో మాట్లాడుతున్న మహేష్

ముక్కామలలో పొలంబడి

ప్రజాశక్తి-పెరవలి

మండలం ముక్కామలలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ మహేష్ మాట్లాడుతూ నవ ధాన్యాలు సాగుపై అవగాహన కల్పించారు. పిఆర్‌పి బుజ్జి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటు రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా చూడాలన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఎపికి అన్యాయం

-ఆర్‌విఎన్ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - కాకినాడ

ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంటులో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ -2023 దేశంలో సంక్షేమ రంగాలకు భారీగా కోతలు విధించి, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందని పెన్షనర్ల సంఘం నాయకులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం కచేరిపేట యుటిఎఫ్ హోం లో రఘుపతి వేంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్-2023 అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు ఎన్. గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన సదస్సులో కె. సత్తిరాజు ముఖ్యవక్తగా ప్రసంగించారు. సుమారు 45 లక్షల కోట్ల రూపాయల అంచనాలతో ప్రకటించిన బడ్జెట్ లో వ్యవసాయం, ఉపాధి హామీ పథకం, స్త్రీ శిశు సంక్షేమ, ఎస్సీ ఎస్టీ సంక్షేమం, మైనారిటీ సంక్షేమ రంగాలకు నిధులు గతం కన్నా కోత విధించారని తెలిపారు. విద్యా, వైద్య రంగాలకు తగిన కేటాయింపులు చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తున్న తరుణంలో ఉపాధి కల్పన గురించి ఈ బడ్జెట్ నిర్లక్ష్యం వహించిందన్నారు. ఆహార భద్రతకు, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాలపై మన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ అన్యాయం చేసిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్న ఈ సదస్సుకు ఎస్.ఎస్.ఆర్.కె. ప్రసాద్ స్వాగతం పలుకగా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.జి. సూరిబాబు వందన సమర్పణ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సత్తిరాజు

సుంకరపాలెంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం సుంకరపాలెం బైపాస్ జంక్షన్లో సిద్ధి వినాయక ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సుంకరపాలెం గ్రామ సర్పంచ్, తాళ్లరేవు మండల సర్పంచల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ. గత 18 ఏళ్లు గా ఆటో యూనియన్ వేసవిలో చలివేంద్రంలో బాటసారుల దాహార్తి తీరుస్తూ సేవలందించడంపై సభ్యులను కొనియాడారు. యూనియన్ స్థాపించి 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు సర్పంచ్ నాగేశ్వర రావును సత్కరించారు. యూనియన్ అధ్యక్షులు విత్తనాల ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులు కేసునుకుర్తి చిన్న. గురజాపు లోవరాజు, గుత్తుల సుబ్రహ్మణ్యం, రెడ్డి రాము, కావూరి ఉదయ్, రవి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

కరాటేలో సామర్లకోట విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - సామర్లకోట

విశాఖపట్నం శిల్పారామంలో గత ఆదివారం జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సామర్లకోటకు చెందిన కరాటే పాఠశాల విద్యార్థులకు పలు పతకాలు లభించినట్లు మంగళవారం స్థానిక కోచ్, ఏపీ శోతోఖాన్ కరాటే అసోసియేషన్ ఏపి ఉపాధ్యక్షులు డి.శంకరరావు తెలిపారు. తమ పరిధిలోని సామర్లకోట, కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల నుంచి 128 మంది విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో పాల్గొన్నట్టు తెలిపారు. తమ విద్యార్థులు 15 మందికి కటా పోటీల్లో సిల్వర్, బ్రాంజ్ పథకాలను లభించాయన్నారు. ఫైట్లో ఒకరికి బంగారు పతకం, మరో నలుగురికి సిల్వర్, బ్రాంజ్ పథకాలు లభించాయన్నారు. విద్యార్థులను స్థానిక లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తులూరు వీర్రాజు (రాజా), లయన్స్ జిల్లా రెండవ వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర్ ఈశ్వర కుమార్, స్థానిక క్లబ్ అధ్యక్షురాలు సుధారాణి, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ట్రోఫీని అందుకుంటున్న విద్యార్థులు, కోచ్‌లు

యానాం వార్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్. వేదికపై మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు

అందాన్ని రెట్టింపు చేసేది టైలర్ మాత్రమే

ప్రజాశక్తి- యానాం

యానాం శ్రీ విగ్నేశ్వర టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ముస్లిం కళ్యాణమండపంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఏఓ మునిస్వామి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ మనుషుల అందాన్ని రెట్టింపు చేసే విధంగా దుస్తులు కుట్టేది కేవలం ఒక టైలర్ మాత్రమే అని అన్నారు. టైలర్స్ సమస్యలు పరిష్కరిస్తామని, తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ముందుగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియం ఎలియాస్ హోవే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిక్కిరెడ్డి సత్యానందం, మల్లాడి విష్ణుమూర్తి, గోపాలకష్ణ, సత్య భాస్కర్,పిల్లి ఉమా, రజక్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి నగర్‌లో రోడ్లు వేయాలని వినతి

స్థానిక కనకాల పేట ధనలక్ష్మి నగర్‌లో రోడ్లు వేయాలని మంగళవారం స్థానికులు మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ ను కలిసి స్థానిక నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు అర్ధాని దినేష్, హంసాని రామలక్ష్మణుడు వినతిపత్రం అందించారు. గత సంవత్సరం రోడ్లు వేయడానికి ఎంపీ నిధులు నుండి రూ.20 లక్షలు మంజూరు చేసినప్పటికీ రోడ్డు పనులు ప్రారంభించలేదని తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని వారు కోరారు.

క్యాచ్ ది రైన్ పోస్టర్ ఆవిష్కరణ

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడ మంత్రిత్వ, జల శక్తి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో క్యాచ్ ది రైన్ పోస్టర్‌ను ఆర్ఏఓ మునిస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటిని వధా చేయకుండా ప్రతి ఇంట ఇంకుడు గుంటలు తవ్వుకుని భూగర్భ జలాలను నింపుకోవాలని భవిష్యత్‌లో ఉపయోగ పడతాయని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్పి ఆర్ రఘునాయగం, ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, జల్లా యువజన అధికారి తిర్రి గోపి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాకర్ పాల్గొన్నారు.

పోలీసు అధికారుల సేవలు అభినందనీయం

పోలీసు అధికారుల సేవలు అభినందనీయమని మాజీ మంత్రి మల్లాడి కష్ణారావు కొనియాడారు. యానాంలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పోలీస్ శాఖలో పనిచేస్తున్న గూటం శివ గణేష్,ఎస్ఐ తోట వెంకటేశ్వరరావులు మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్ కాంప్లెక్స్‌లో సన్మాన సభ ఏర్పాటు చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ గణేష్‌ని, ఎస్ఐ తోట వెంకటే శ్వరరావులను ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పి రఘునాయిగం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ శేరు నూకరాజు, ట్రాఫిక్ ఎస్ఐ పువ్వల వీరభద్ర స్వామి, ఎస్ఐ కట్టా సుబ్బరాజు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఐఆర్ బి పోలీసులు, హోం గార్డులు పాల్గొన్నారు.

సిఐ, ఎస్ఐల ఉద్యోగ విరమణ సత్కార సభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జైపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లులో జైపూర్ సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ నిరంజన్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీపై మూతబడి ఎనిమిదేళ్లు అయ్యిందన్నారు. ఫ్యాక్టరీ మూతపడటంతో దీనిపై ఆధారపడిన కార్మికులు, రైతులు, కూలీలు వీధిన పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీని తెరవాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి బకాయిలు చెల్లించి ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని తెరిపించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీని తెరిపిస్తే 13 మండలాల్లో 150 గ్రామాల్లో రైతులు చెరకు పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. రైతుల డిపాజిట్లను వడ్డీతో సహా చెల్లించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రైతు సంఘం నాయకులు కంకటాల బుద్ధుడు తదిరులున్నారు

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఘనంగా స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడరూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం ఘనంగా జరిగింది. న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ సమాజ సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను మరింత ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. స్థానిక గల్లి నుంచి పెద్దపెద్ద నగరాల వరకు చిన్న పెద్ద అనే తారతమ్యత లేకుండా స్వచ్ఛంద సంస్థలు సమాజాభివద్ధికి కషి చేస్తున్నాయని అన్నారు. నిత్య అన్నదానం, రక్తదానం ,మానవ హక్కులపై అవగాహన సదస్సులు , ఉచిత వైద్య శిబిరాలు ఇలా పలు కార్యక్రమాలను సంస్థలు నిర్వహిస్తున్నాయని అన్నారు.

ఇంటింటా పారిశుధ్యంపై శిక్షణ

ప్రజాశక్తి-కడియం

జన్ సాహస్, సేఫ్ వే సంస్థల ఆధ్వర్యంలో 'ఇంటింటా పారిశుద్యం" అనే అంశంపై పంచాయతీ ఆవరణలో కమ్యూనిటీ వాలంటీర్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, 'ఇంటింటా పారిశుధ్యం' కోసం అందరం పాటుపడాలన్నారు. దీని కోసం జన్ సాహస్ మరియు సేఫ్ వే సంస్థలు తమ గ్రామంలో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ మార్గాని అమ్మాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జన్ సాహస్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ పట్నాయక్,, ఉప సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, రిసోర్స్ పర్సన్ చిట్టి శంకర్, వెల్ఫేర్ సెక్రెటరీ రమేష్, కమ్యూనిటీ వాలంటీర్లు పాల్గొన్నారు.

తొలి రాష్ట్రపతికి నివాళి

ప్రజాశక్తి-తాళ్లపూడి

దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ని ఆదర్శంగా తీసుకోవాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు అన్నారు. బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా స్వాతంత్ర్య పోరాటంలో రాజేంద్రప్రసాద్ ఎనలేని సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాబూరాజేంద్రప్రసాద్ చిత్రపటం వద్ద నివాళి

బిసి బాలికల వసతి గృహానికి 'వాసవి' వితరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక గణేష్ చౌక్‌లోని ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహంలోని విద్యార్థినుల సౌకర్యార్థం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సీలింగ్ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లను అందించారు. లైట్లు, ఫ్యానుల లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని వార్డెన్ సత్యకుమారి వాసవి క్లబ్ వారికి విన్నవించగా వారు స్పందించారు. జడ్‌సి బ్రహ్మగిరీష్ చేతుల మీదుగా వాటిని మంగళ వారం వి ద్యార్థినులకు అందించారు. అలాగే ఐదు గురు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు వెంకటసూర్యనారాయణమూర్తి, సెక్రటరీ బత్తుల శ్రీరాములు, ట్రెజరర్ పింజర్ల నరసింహగుప్త, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

హై స్కూల్‌కు బీరువా బహూకరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువైన బీరువాను బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ నాయుడు మంగళవారం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో వీటిని సమకూర్చామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

టిడిపి హయాంలోనే హార్బర్

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

హార్బర్‌ను తీసుకువచ్చిన ఘనత అప్పటి టిడిపి ప్రభుత్వానికే చెందుతుందని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ తెలిపారు. మంగళవారం అమీనాబాద్,ఉప్పాడ గ్రామ మత్స్యకార నాయకులను కలిసి మత్స్యకార సమస్యలపై చర్చించారు. అనంతరం వర్మ మాట్లాడుతూ వైసీపీ అధికార ఎంఎల్ఏ దొరబాబు హార్బర్ నిమిత్తం 422 కోట్లు తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. అలా చెప్పుకున్నందుకు సిగ్గు పడాలని అన్నారు. నువ్వు అధికారం చేపట్టి మూడున్నారేళ్ళు అవుతుందని, హార్బర్ ఎలా తీసుకువచ్చావని ప్రశ్నించారు. నేను హార్బర్ కోసం మాట్లాడినట్లు అసెంబ్లీలో రికార్డ్స్ లో ఉంటాయని, దురదృష్టవశాత్తూ మేము శంకుస్థాపన చేయలేకపోయామని అన్నారు. హార్బర్ క్రెడిట్ అంతా చంద్రబాబుకే దక్కుతుందని, ఈ విషయం ఇక్కడ మత్స్యకారులందరికి తెలుసని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హార్బర్ కోసం ఇన్స్పెక్షన్, పబ్లిక్ హియరింగ్ చేయించి, డిఫెన్స్ సర్కిల్‌లో ఉంటే మరలా దాని నుండి వెనక్కి పంపించి, ఫారెస్ట్ ఆమోదం, పర్యావరణ అనుమతి, ఆసియా బ్యాంకు ఇన్స్పెక్షన్ ఇవ్వన్నీ టీడీపీ హయాంలో మేము చేయిస్తే ఈ రోజు వైసీపీ ఎంఎల్ఎ దొరబాబు మేమే చేయించామని డప్పులు కొట్టుకుంటున్నారు. ఎంపీ వంగా గీత కూడా ఇదే మాట మాట్లాడుతున్నారన్నారు. మత్స్యకారులు నిమిత్తం ఏసీ గౌడౌన్ సిస్టంను పెట్టి, ఒక్కొక్కరికి లాకర్‌లు ఏర్పాటు చేసామని, ఇప్పుడు ఉందో లేదా తీసేసారో చూడాలన్నారు. హార్బర్ కి దగ్గరికి సి.సి.రోడ్డు ఎంపీ చందాలు రూపేణా లంచాలు తీసుకుని రోడ్డు వేయించలేకపోయారని విమర్శించారు.కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, సురాడ రాజు, సురాడ నాగేశ్వర రావు, చోడిపల్లి ప్రసాద్, బాదిన నాగేశ్వర రావు, మేరుగు భూషణం, తిక్కడా తాతారావు, రాచపల్లి సనపయ్య, ఒసిపల్లి అప్పన్న, చొక్కా దావీద్, కొవ్వూరు రాంబాబు, కోడ జగన్నాధం పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం కట్టమూరులోని రెండు గ్రామ సచివాల యాలలో మంగళవారం ఉద్యోగులు, వాలంటీర్లకు వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే మ్యాగజైన్ను పంపిణీ చేశారు. అనంతరం సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లులు తీసుకోవాలన్నారు. కల్తీలు, మోసాలు విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, సచివాలయాల కార్యదర్శులు రేకపల్లి సురేష్,బండారు దివాకర్,వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కరరావు, సభ్యులు కెవివి లక్ష్మి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి- రౌతులపూడి

ప్రతి ఒక్కరూ తమ వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, పొల్యూషన్. లైసెన్స్ విధిగా ఉండాలని కోటనందూరు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు. మంగళవారం బలరామపురం- రౌతుల పూడి రహదారి మధ్యలో వాహనాలను తనిఖీ చేపట్టారు. నూతన వాహనాలు కొనుగోలు చేసిన వ్యక్తులు విధిగా హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు వేయించు కోవాలని తెలిపారు.

దస్తావేజులు పడిపోయినవి

నా క్లయింటు అయిన పూర్వం తూ॥గో॥ జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ పట్టణం, ఆర్.ఆర్.రోడ్, డో.నెం. 70-17-23రు కాపురస్తులు నెక్కంటి శ్రీనివాసరావు గారి భార్య **శ్రీమతి నెక్కంటి లక్ష్మి** గారు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తాలూకు ఆస్థి (ఖాళీ స్థలము) ది.15-06-2020వ తేదీన కాకినాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రయ దస్తావేజు నెం.4383/2020కు సంబంధించిన లింకు దస్తావేజులు అనగా సామర్లకోట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన (1) దస్తావేజు నెం.690/2010, (2) దస్తావేజు నెం.691/2010, (3) దస్తావేజు నెం.511/2009, (4) దస్తావేజు నెం.512/2009, (5) దస్తావేజు నెం.4157/2008, (6) దస్తావేజు నెం.4158/2008 గల దస్తావేజులను ది.01-02-2023వ తేదీన సామర్లకోట సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గర గల జెరాక్స్ షాపుకు జెరాక్స్ కొరకు తీసుకొని వెళ్ళుచుండగా, మార్గ మధ్యలో పడిపోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు.

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్
డో.నెం.23-7-7/1, దుగ్గిరాలవారి వీధి
కాకినాడ, సెల్: 9059439999

In the Court of the Principal Junior Civil Judge, Rajamahendravaram
I.A. 1607/2019
O.S. 646/2010

Between:
Boggavarapu Suryanarayana
...Petitioner/ Plaintiff
AND
1. Boggavarapu Sitha Mahalakshmi (died)
2. Boggavarapu Subrahmanyeswara Sarma and 26 others
...Respondents/ Defendants

To:
R-28: Boggavarapu Satyanarayana Murthy, S/o. (late) Satyanarayana, Hindu, aged 58 years, C/o. Boggavarapu Sriramam, S/o. (late) Suryanarayana, Hindu, aged 53 years, Employee, R/o. D.No. 5-77, Tapeswaram, Alamuru, J.C.J.
...28th Respondent/ Proposed Party

పై దావాలో 1వ ప్రతివాది చనిపోయినందున వార్కి మిమ్ములను వారసులుగా చేర్పించమని పై I.A. 1607/2019 పిటిషను దాఖలు చేసి పిటిషనరు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై పిటిషనులో మీ హాజరు నిమిత్తం **ది. 24-3-2023నకు వాయిదా. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥** లగాయితు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు పై కోర్టు వారితో మనవి చేసుకోవలెను. లేనియెడల పై గ్రంధం మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

ఇంద్రగంటి విశ్వనాధం
రాజమహేంద్రవరం పిటిషనరు తరపు అడ్వకేటు
ది.26-2-2023 సెల్: 9849579614

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 383/2022 in O.S. 147/2022

Between:
అద్దంకి గణేష్ -పిటీషనర్
మరియు
జుత్తుక శ్రీనివాసరావు -రెస్పాండెంట్

To:
జుత్తుక శ్రీనివాసరావు, S/o. నాగభూషణం, 43 సం॥లు, డో.నెం. 5-106, కరకుదురు గ్రామం, పెదపూడి మండలం.

పై నంబరు కేసులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 17-03-2023వ తేదీన** పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీరు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు ఉన్న ఎడల శ్రీ కోర్టు వారికి తెలియజేయవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

పిఠాపురం **వంటెద్దు శ్యాంప్రసాద్,** అడ్వకేట్
01-03-2023 పిఠాపురం, సెల్:9032212577

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 147/2022

Between:
అద్దంకి గణేష్ -వాది
మరియు
జుత్తుక శ్రీనివాసరావు -ప్రతివాది

To:
జుత్తుక శ్రీనివాసరావు, S/o. నాగభూషణం, 43 సం॥లు, డో.నెం. 5-106, కరకుదురు గ్రామం, పెదపూడి మండలం.

పై నంబరు కేసులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 17-03-2023వ తేదీన** పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీరు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు ఉన్న ఎడల శ్రీ కోర్టు వారికి తెలియజేయవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

పిఠాపురం **వంటెద్దు శ్యాంప్రసాద్,** అడ్వకేట్
01-03-2023 పిఠాపురం, సెల్:9032212577

మహారాజశ్రీ 7 వ అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం
G.O.P. No. 4/2023

బిట్వీన్:
చింతా శ్రీహరి ***...పీటీషనరు***
(In the matter of Minor Chinta Siva Nagendra Kumar S/o Srihari, Dr.No. 6-4-8, Kakarla Veedhi, Peddapuram)
AND
NIL ***...రెస్పాండెంట్***

పై నంబరు గ్రంధములో పైన తెలిపిన పీటీషనరు కుమారుడు అయిన చింతా నాగేంద్ర కుమార్ (వయసు 5 సం॥రాలు) మైనరు అయినందున మైనరు పేరు మీద వున్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆయన కుమారుడు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా పై పీటీషనరు ఈ ఒరిజినల్ పీటీషనును పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల **దివి. 10-03-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEUDLE

East Godavari District presently Kakinada District, Peddapuram Mandal, Peddapuram Municipality, Ward No.4, Kakarla Vari Veedhi, T.S.No.2-18-1022, D.No.6-4-8, assessment NO.1510, new Assessment No.1062001303, Northern side portion and bounded in an extent of 76.71 Sq.Yards and bounded by:

Item No.1: **EAST:** 10.6 ft., property belonging to Kapaganti Kishore and others.
SOUTH: 65.9ft., Remaining property
WEST: 10.6 ft., Remaining property
NORTH: 65.90 ft., Item No.2
Within the above boundaries an extent of 76.71 Sq. yards vacant site with all easementary rights

Item No.2: **EAST:** 5.6 ft., property belonging to Kapaganti Kishore and others.
SOUTH: 65.9 ft., Item No.1
WEST: 5.6 ft., Remaining property
NORTH: 65.90 ft., property belonging to Kotha Ayyappa.

Within the above boundaries an extent of 70.18 Sq. yards vacant site with all easementary rights
The total extent of both items together an extent of 116.89 Sq. Yards vacant site with all easementary rights.

P.S.N.MURTY (CHINNI), Advocate
Peddapuram, 98482 77308

గ్రామపంచాయితీ కార్యాలయము, ఆలమూరు

పత్రిక ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, ఆలమూరు గ్రామపంచాయితీ ఏరియాలో క్రొత్తగా నిర్మించిన 9 షాపులకు నెలవారి అద్దె కొరకు గుడ్‌విల్ అక్షన్ రూ. 1,50,000/-లు షాపు ఒక్కంటికి (కంట్రిబ్యూషన్ అనగా తిరిగి చెల్లించబడనది) పద్ధతిన 5 సంవత్సరములు కాలమునకు ది. 07-03-2023వ తేదీన ఉదయం గం॥ 11.00 లకు ఆలమూరు గ్రామపంచాయితీ కార్యాలయము వద్ద పాట నిర్వహించబడును. కావున సదరు పాట పాడుకొనే వారు 5 సంవత్సరముల కాలమునకు షాపు ఒక్కంటికి గుడ్‌విల్ అక్షన్ (కంట్రిబ్యూషన్ అనగా తిరిగి చెల్లించబడనది) రూ. 1,50,000/-లు చెల్లించి పాట పాడుకొనవలసినదిగా తెలియచేయడమైనది. సదరు పాట షరతులు గ్రామపంచాయితీ పనిచేయు వేళలలో వచ్చి తెలుసుకొనవలసిందిగా తెలియచేయడమైనది.

ప్రదేశము: ఆలమూరు
తేది: 28-02-2023

సం/- **కర్రి సంజీవరెడ్డి**
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఆలమూరు

సం/- **నేలపూడి లావణ్య**
సర్పంచ్
గ్రామపంచాయితీ, ఆలమూరు